సీ॥ గగనప్రచుంబితాగ్రసమేత ధాత్రీధ
రముల మిక్కిలి ప్రయాసమున దాఁటి
క్రూరసత్త్వవిహార ఘోరమా దుర్గమా
రణ్యభూములను ధైర్యమున దాఁటి
భీకరధ్వానహృత్కంపకరాంబుధితుల్య
కూలంకషములు లవలీల దాఁటి
తీవ్రాతపవ్యాప్తదగ్ధ విస్తీర్ణసై
కతతలంబుల మహోగ్రతను దాఁటి;

తే గీ॥ అమరదుస్సాధ్యమైన దుర్గమును నిశిత
ఘోరశస్త్రవిద్యాప్రదక్షు లగు నసకు
మారమాతృభూమి యగు చిత్తూరుదుర్గ
రాజమును ముట్టడింప దుర్బలుల మ సాజము॥

జయసింగు—ధాత్రీధవాగ్రణీ! గోరాసింగు నిశ్చయించిన విధంబున నా తుదముట్టాఘాసము చిత్తూరుదుర్గంబును ముట్టడింప నసమర్థుండను మాట నిక్కంబు. కాక యాతఁడు మార్గమధ్యాగతంబులై యనితరోపాయసాధ్యంబు లగు నాటంకంబులను లక్ష్యముఁజేయక దాఁటి వెడలినయెడల మొట్టమొదట రాజపుత్రస్థానంబున కీశాన్యప్రదేశ సంరక్షణకరంబు లగు "నాలివార్ భర్తపురి" దుర్గంబుల గడచికదా రావలయును.

ప్రతాప—రసపుత్రకులాంధ్యతాగ్రణీ! రిపుక్షోణీశుం డగు నల్లాయుద్దీనుండు.

మ॥ సకలారణ్యనదీమహీధరభయాశ్చర్యప్రదక్షోణి ను
త్సుక మొప్పారఁగ దాటి దేవగిరినాథుం డేలు దుర్గంబు భం
గ కృతంబుం దగఁ జేసి నింక మనదుర్గశ్రేష్ఠముం బట్ట నై
నిక సంఘంబులతోడ దాఁటి వెడలు న్నిక్కమ్ము ముమ్మాటికిన్॥

వచ్చినను మన దుర్గంబును స్వాధీనపఱచుకొనుదునని కలలో నైనఁ దలంప వలదు.

(ప్రవేశము-చిదానంద యోగి)

చిదా—మహారాణాగారూ! భీమసింగుమహారాణాగారు! రాజపుత్ర యోధులారా!

చం॥ బవరము చేయ వచ్చె రిపునాథుఁ డెఱింగియు లేకమై మహా
రవమున వచ్చుచుండె నిఁకఁ బ్రజ్ఞలు పల్కుట కాదు వారి నా
హవశమున నిరార లివ్విధిని వ్యర్థులకై వడి మిన్నకుండినన్
న్నవరకుఁ జేయు కాలమునఁ గాంతులు వారలు నిష్ఫలంబుగన్॥

మ॥ (పంచపాళి)
కరవాలంబును జేతఁ బట్టినది సంగ్రామస్థలిన్ దోర్బలా
కరులౌ క్షత్రియ రూపుమాపుటకునై కాదే విచారింపగన్
ధరణీపాలురు దేశరక్షకును మున్ సంగ్రామరంగంబు లం
దురకాంశుల నోడఁజేసి జయముం బొందంగ లేదొక్కొ- మీ
కరవాలంబులు రిక్తబుచ్చి రిపులన్ ఖండించ లేరో కో॥

మీరు లందఱును సమరసిద్ధులై యుండవలయును. చక్రవర్తి సకల సైన్యములతోఁ గిల్లాపై దాడివెడలి నాఁడు.

(ప్రవేశము-సేవకుఁడు)

మహారాజా! ఎవఁడో తురకవాఁడొకఁడు వచ్చియున్నాఁడు.

భీమ—తురకవాఁడు వచ్చియుండెనా? త్వరలో నాతనిఁ గొనిరమ్ము.

(ప్రవేశము-తురకవాఁడు.)

తురక—భీమసింగు మహారాజా! అల్లాయుద్దీను పాదుషాగారు మీతోఁ గొన్నిమాటలు జెప్పుమని నన్ను బంపెను.

భేదంబు గ్రహింపక సుక్షత్రియానీకంబులపైఁ గక్షుం బూని సకలాక్షౌహిణీసమేతుండై జన్యక్షోణీస్థలంబునఁ బ్రత్యక్షంబు గానిండు.

సీ॥ దుర్మార్గమతులైన తురకనాథములఁ బట్టి
సింహంబు గ్రైవసీఁ బట్టువాఁడ
రణకుతూహలుఁడై తురకసైన్యముల యందు
జచ్చర పిడుగునై చెలఁగు వాఁడ
బోరున నెదురైన ముష్కరాధము లందు
బ్రళయానలము భంగి గసులు వాఁడ
మృత్యుదేవతఁ బోలె మ్లేచ్ఛసైనికు లందుఁ
జేరి దిగ్భ్రమ మునఁ జేయువాఁడ

తే॥ గీ॥ కదనకేళిని నిశిత ఖడ్గమును బూని
సెగఁబడి రిపుల మస్తముల్ ద్రెళ్ళవేసి
సగరాంబుధి నీదియు భంగి గలుతు
పానుపా భీతచిత్తుఁడై పట్టినాఁగ॥

అజితసింగు— నృపాలతిలకమా! శాత్రవానీకంబులు చిత్తాగును ముట్టడించిన నేమి? ద్వాదశార్కులబోలు మాత్రాతృద్వాదశ ప్రభాకీలలఁబడి శత్రుతుమాధీశులను మలఁబెట్టివచ్చినగదా దుర్గలక్ష్మిని స్వాధీనం బొనర్చుకొనుట!

చిదానందయోగి— రసపుత్ర భూమండలాధిపా! యా తురుష్కకుంటాలంబులు మండితాఖండభూతులగు ప్రచండమార్తాండనందనోద్భవులపై దండువెడలిన నేమి?

సీ॥ రణవనీస్థలిని గోరాసింగ మార్చిన
యవనము దేహంబు లవనిఁ బడవె?

భీమ.— ఉ॥ దుర్గము బట్టెనంచొ-గద దోర్బలశాలునిభంగి బొంగి స
న్మార్గధురీణులైన మము మార్కొని దుర్గముఁ బట్టలేఁడె? దు
ర్మార్గుఁడు, చక్రవర్తి; పలుమాటలిఁ కేలనుపొమ్ముపొమ్ము నిన్
దుర్గతి పాలొనర్చినను దోసముగల్గును దూతవాటచే॥
శూరాగ్రేసరులంతా! మనమితని దూషించవలసినదేమియున్నది
ఈతంపు తన సేనకాధగ్ర్మం బనుసరించినాడు. (రహిమానువం
కదిరిగి) రాయభారము సవిస్తరముగాఁ జెప్పుము.

రహి.—మహారాజా! అందులకు మీరంగీకరింపనిచో మీదుర్గంబును
భగ్నం బొనరించువాఁడనని చెప్పుమనెను.

భీమ.— నీవు మీచక్రవర్తి కొద్దకు మరలి పోయి, యివ్విధంబునఁ
జెప్పుము.

సీ॥ ఆజన్మమరణంబు నాహవకేళియే
యన్నపానములు మా కగునటనుము
దుష్టులశిక్షించి శిష్టులగాచుటే
నీలకంకణము ముంజేతి కనుము
మానాభిమానముల్ మాతాపితలుపారు
మము ధైర్యమును సహజంబులనుము
నిత్యసత్యముమాకు నియమంబుధర్మమే
మార్గంబు కూర్మార దుర్మార్గ యనుము
తే॥ గీ॥ మానవంతుడైన యెడల మాటలుడిగి
కత్తి బట్టియు మాంతోడఁ గిదసమందుఁ
బోరి యశమును గాంచు మోమూర్ఖచిత్త
మ్లేచ్ఛకులపాంసనాధమ! తుచ్ఛ! యనుము॥

రహి.— మహారాజా! యింకొక సంగతి కద్దు. అట్లుగాక మీరాపె
నాతనికిఁ జూపించినను సరే యతఁడు కోటముట్టడి మానపో

శముగా) ప్రేయసీ! రాయభార మంగీకరించితిమి (అని తలవం చుకొనును.)

పద్మి — ప్రాణనాయకా! ఏమట్లు చింతాక్రాంతులైతిరి? రాయ భారంబు విధిలేక యంగీకరింపవలసివచ్చినదా?

భీమ — విధికత్వంబుగానైన నేమి, గాకున్నను నేమి, సందేశంబును స్వీకరించితిమి.

పద్మి — నాథా! అందున నది యోచింపరా?

భీమ —

ఉ॥ అంబురుహాయతాక్షి! విను, మా తురగాధిపు డంపె రాయభా
రంబు నదెట్టులన్న నినుఁ గన్నన నాతని కిత్తుమేని దు
ర్గంబును వీడిపోవు వికటంబని యెంచి నిన్నునాక సంగిడుచు దు
ర్గంబును బాహ్వానార్చ్చ వడిగా రసపుత్రుల గెల్చువాడనని॥

ప్రథమంబు నాతండిట్లుఁ బంప రసపుత్రులెల్లరు కోపోద్రేకులై యట్టి సందేశముఁ దెచ్చినవానిని వధింప యత్నింప నేను వారించితిని. అంత నాతం డింకొకవిధంబునఁ దెల్పెను.

పద్మి — ఔరా! యీతురుష్కపు రక్కసుండెంతఁ దలపెట్టెను. తొల్లి రావణుండు సీతను దొంగిలిపోయెనని యీతండు నన్ను దొర తనంబున గొంపోవ నెంచెనుగాని పరకాంతాపహరణంబున రావణుండు ప్రాణంబుల గోలుపోయెనని దలంచలేడు కాబోలు నాథా! రెండవ తెఱం గెద్ది?

భీమ — కాంతామణీ! భవదీయజగన్మోహనాకారం బొక్కసారి చూపి నేత్రోత్సవం బొనరించిన నాతఁడు ముట్టడి మానిపోవు నని. ఇందులకు మే మనుకూలించితిమి

టేల్లును. ఏల వృథాజనవినాశనమును, ధనవ్యయము నొనరించుకొనవలయు?

పద్మి— నాథా! భర్తయానుజ్ఞ మీరుట పాతివ్రత్యలక్షణంబుగాదు. కావుననందులకు నేనంగీకరించితిని. నా కితఁడు బొడఁగట్టకుండ నాప్రతిబింబం బతనికిఁ గనుపఱుపుఁడు.

భీమ— రేపు సూర్యోదయంబుననే భవత్ప్రతిబింబ సందర్శనార్థంబు చక్రవర్తి రాఁగలఁడు.

సెలవిఁక నిమ్ము. చాలకాల మైనది. నేఁ బోయెదను. (నిష్క్రమణము)

తృతీయరంగము.

రాజపుత్రుల సభ.

(ప్రవేశము)- భీమసింగు, గోరాసింగు, జయసు, ప్రతాపసింగ్, సమర, దుర్గ, అజిత, బాదూల్‌సింగు, సాగిర, కూర్చుండి యున్నారు.

(ప్రవేశము- భయకంపితుడై యల్లాయుద్దీనుఁడు.)

భీమ— చక్రవర్తిగారు! విచ్చేసితిరా? అదిగో పద్మినీదేవిని జూడుఁడు.

అల్లా— (భయముతోఁ దడఁబడుచు బాగుగఁ జూచి) భీమసింగ్ మహారాజా మీరు నాకొసఁగిన మర్యాదలకుఁ జాల సంతోషించినాను. మీధర్మగుణమును నెన్న నేరికిశక్యము? కాకున్న నెంటరిగావచ్చిన శత్రురాజునకు నెంతయో మర్యాద నెవరు చేయుదురు?

(సింగులు చక్రవర్తిని గత్తులతోఁ గొట్ట యత్నింతురు)

భీమ— చక్రవర్తిగారు! నేను మీచేతఁ బొందిన బహుసంభావనయిదేనా? (సింగులవైపు జూచి) రాజపుత్రు లధర్మము నొడిగట్టుకొందురా?

హా! పతంగివంశోద్ధారకులారా! నవమాసములు మోసి కని యెంతయో శ్రద్ధతోఁ బెంచిన మీజననియొక్క శోకానలము నెట్లార్పఁ గలవాఁడను?

శూర—మహారాజా! యిన్నియు నెఱింగిన మీరే యిట్లు బేలలై వాపోయిన నిఁక లోకంబున నితరులైన తలిదండ్రులవిషయమై యేమి చెప్పఁగలను.

భీమ—శూరసింగ్జీ! తదనంతర మేమైనది?

శూర—తదనంతర మో దేవా! యిట్లు పదునొకండ్రుగురు నొక్కసారి మడయుటఁ బ్రేక్షించి శిథిలశేషంబులైన ప్రాకారంబుల భూమిచదరంబులఁ జేసి కోటలోఁ బ్రవేశింప సమకట్టు ప్రతిపక్షసైన్యంబులం గని రసపుత్రసైన్యనాయకుండగు దుర్గసింగత్యంతకోపావేశంబున మండిపడుచు నిశితాగ్రశస్త్రంబును ఝళుఝళిం ద్రిప్పుచుఁ దనసైన్యంబుతోఁ దురుష్కసైన్యంబులపైఁ జెలరేగి యనేకొక్కొక్క బాణపుంజంబుఁ బెక్కుమందిని నిగ్రహించుచు శస్త్రాస్త్రవిద్యాపారంగతను వెల్లడిచేయుచుండ మ్లేచ్ఛసైన్యాపనాయకుఁడగు హసనఖానుఁడు తనసైన్యముల నొక్కమ్మడిని రసపుత్రయోధుల నెదుర్కొన నాజ్ఞనిచ్చి శిథిలప్రాకారరక్షకులైన రసపుత్రులనెల్ల దునుమాడి మనదుర్గసింగును గూడ స్వర్గమునకంపెను.

భీమ—ఏమీ! రసపుత్రయోధుల దురదృష్టము! తల పడినవారిలో నొక్కండైనను బ్రదికిరాకుండెను! తరువాత, తరువాత.

శూర—అనంతర మో ప్రభూ! దుర్గసింగు స్వర్గస్థుఁడగుటఁ గని రణజిత్సింగు తనసైన్యంబులతో నుక్కుపెట్టునఁ దురుష్కుల నెదుర్కొని వివిధగతుల దునుమాడుచు తననామంబును సార్థకపఱచుకొనుటఁ గాంచి రసపుత్రయోధులు శిథిలంబులైన ప్రాకా

